## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, ఏప్రిల్ 10, 2026 పేజీలు: 6


## మన ఊరు - మన భద్రత

# మన బాధ్యత

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

హెల్మెంట్ ధరించి ప్రాణాలు రక్షించు కొండి

డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



## అటవీ ప్రాంతంలో

# పెద్దపులి సంచారం

### గ్రామాలకు హెచ్చరిక



## జర్నలిస్ట్ కాలనీలో 22 సీసీ కెమెరాల ప్రారంభం



# చిన్నారుల అసాధారణ ప్రతిభ

- భగవద్గీత పఠనంలో 'ఎలైట్ వరల్డ్ రికార్డ్' సాధించిన అన్నదమ్ములు

-కురుక్షేత్ర నుండి శృంగేరి వరకు: ఆధ్యాత్మిక వేదికలపై మారుమోగిన కామారెడ్డి చిన్నారుల పేరు

- జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర,





## మన ఊరు - మన భద్రత

# మన బాధ్యత

ఆర్మూర్ ఏప్రిల్ 09 ప్రజాజ్యోతి

ఆర్మూర్ అరైవ్ అలైవ్ -- 2026"లో రోడ్ సేఫ్టీ , సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ ,డ్రగ్స్ నియంత్రణ , సీసీటీవీ కెమెరాల ఏర్పాట్ల పై గ్రామ సర్పంచ్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహణనిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ డివిజన్ పరిధిలో కొత్తగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచులతో మన ఊరు - మన భద్రత - మన బాధ్యతఅనే కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని కామాక్షి కన్వెన్షన్ హాలు నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,పాలొగొన్నారు. ఈ సందర్భముగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అరేవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది ప్రమాదాలు కు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా నిర్వహించాలనేటువంటి ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుంది. వ్యవసాయాదరులు రోడ్డు పై ధాన్యం ఆరబెట్టినప్పుడు భద్రత కోన్లు, లేదా బకెట్ పెట్టి స్టిక్కర్లు అంటించాలని , డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడకం నిషేధం అని , ప్రతిఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని , డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనాల మధ్య తగినంత దూరం ఉండేటట్లు చూడాలని , యువత డ్రగ్స్ కు బానిస కాకుండా ప్రతీ ఒక్కరు వారిని గమనిస్తూ ఉండాలని ,

ఆన్లైన్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలని , రోడ్డు భద్రతా నియమాలు ,ట్రాఫిక్ నిబంధనలు ,డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక వేగం , క్రమశిక్షణ లోపం ,అలసటతో వాహనం నడపడం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తాయని వివరించారు. ఆరోగ్యంపై శ్రద్ధ , ట్రాఫిక్ నియమాల కట్టుదిట్టమైన పద్ధతుల ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల నివారణకు , డ్రగ్స్ మీద యువతకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఆర్మూర్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి యొక్క తల్లిదండ్రులు వచ్చి మాట్లాడటం జరిగిందిఆ తరువాత అరైవ్ అలైవ్ సంబందించిన ప్రతిజ్ఞ చేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ జి. బస్వా రెడ్డి ,ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లహరి రఘు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాటిపల్లి గంగారెడ్డి ,ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, సైబర్ క్రైమ్ ఏసిపి, వెంకటేశ్వర్లు, ఆర్మూర్ టౌన్ సిఐ సత్యనారాయణ ,ఆర్మూర్ రూరల్ సీ.ఐ జి.జాన్ రెడ్డిఐ-రాడ్ మేనేజర్ శ్వర్ష , ఆర్మూర్ డివిజన్ ఎస్.ఐ లు శ్రజనీకాంత్ ,సంజీవ్ ,అనిల్ ,రాము , శ్యామ్ రాజ్ ,శైలేందర్ కిరణ్ పాల్ , రాజేశ్వర్ కౌన్సిల్ మెంబర్స్ సుందర్ ,క్రాంతి గంగారెడ్డి ,నిజంసాగర్ మాజీ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ శ్రీ వై.సాయ రెడ్డి ,సాగర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ లు ,వార్డ్ కౌన్సిలర్లు , ప్రజలుపోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారుల అసాధారణ ప్రతిభ

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 09. (ప్రజాజ్యోతి)

భిక్నూర్ ఎస్.ఐ. ఆంజనేయులు కుమారులు కుశాల్ మనోహర్ యాదవ్ మరియు కార్తీక్ మనోహర్ యాదవ్ లు ఆధ్యాత్మిక రంగంలో అద్భుత ప్రగతిని కనబరుస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా 'గీతా పరివార్' నిర్వహిస్తున్న ఆన్‌లైన్ తరగతుల ద్వారా శిక్షణ పొందుతూ, భగవద్గీతలోని 18 అధ్యాయాలలో గల 700 శ్లోకాలను అనర్గళంగా కంఠతా నేర్చుకున్నారు. వీరి అకుంఠిత దీక్షకు గుర్తింపుగా గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా, ప్రతిష్టాత్మకమైన "గీతావ్రతి"గా గుర్తింపు పొందారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్వహించిన "జ్ఞానస్మృతి" కార్యక్రమంలో తమ ప్రతిభను చాటి "ఎలైట్ వరల్డ్ రికార్డ్" సర్టిఫికేట్‌ను సొంతం చేసుకున్నారు.

ఈ చిన్నారుల ప్రతిభ దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలలో ప్రశంసలు అందుకుంటోంది. గత ఏడాది జూన్ నెలలో శృంగేరి శారదా పీఠంలో నిర్వహించిన గీతా జ్ఞాన యజ్ఞంలో పాల్గొని, జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారి ఆశీస్సులు, ప్రశంసలు అందుకున్నారు. అలాగే ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రలో నిర్వహించిన "సహస్ర గీతాపఠన" కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి వచ్చిన గీతా పాఠకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు బాబా రాందేవ్ మరియు అయోధ్య రామాలయ ట్రస్టు కోశాధికారి గురు గోవింద్ గిరి చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు అందుకొని జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టారు.

చిన్నారులు సాధించిన ఈ అరుదైన విజయాలను తెలుసుకున్న జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, గురువారం వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎస్పి సమక్షంలో భగవద్గీత శ్లోకాలను అత్యంత స్పష్టంగా పఠించారు. చిన్నారులు పఠించిన శ్లోకాలను శ్రద్ధగా విన్న ఎస్పి , వాటి అర్థాలను అడిగి తెలుసుకోగా.. పిల్లలు ఆ శ్లోకాల అంతరార్థాన్ని ఎంతో అద్భుతంగా వివరించారు. చిన్నారుల ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని చూసి ఎస్పి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని మనస్ఫూర్తిగా ప్రశంసించారు.

అనంతరం ఎస్.పి. చిన్నారులకు స్వీట్లు తినిపించి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశీస్సులు అందజేశారు. చిన్న వయసులోనే ఇలాంటి ఉత్తమ మార్గంలో నడిపిస్తున్న తల్లిదండ్రులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఈ చిన్నారులు ఉన్నత స్థాయికి ఎదిగి కన్నతల్లిదండ్రుల పేరుతో పాటు కామారెడ్డి జిల్లా పేరును కూడా దశదిశలా చాటాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె నరసింహా రెడ్డి, భిక్నూర్ ఎస్.ఐ. ఆంజనేయులు పాల్గొన్నారు.



## అటవీ ప్రాంతంలో

# పెద్దపులి సంచారం

**నిజామాబాదు రూరల్: ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం, సిరిసిల్ల జిల్లా సరిహద్దుల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ ఆర్మూర్ డివిజనల్ ఆఫీసర్ భవానీ శంకర్ తెలిపారు.అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులి సంచారం కనిపించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పులికి ఎటువంటి హాని కలిగించరాదని స్పష్టం చేశారు.పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని, రాత్రి వేళల్లో బయట విడిచిపెట్టకూడదని సూచించారు. పంట పొలాల వద్ద కరెంట్ వైర్లు ఏర్పాటు చేయవద్దని హెచ్చరించారు.

పులి దాడిలో పశువులు చనిపోయినట్లయితే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని, ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు.గ్రామస్థులు అప్రమత్తంగా ఉండి అటవీ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ కే నర్సింగ రావు సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో 22 సీసీ కెమెరాల ప్రారంభం

నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి )

ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో భక్త ఆంజనేయ మందిరం వద్ద ఏర్పాటు చేసిన 22 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయమన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. పట్టణంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునేందుకు ఇవి దోహదపడతాయని చెప్పారు.

సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని, నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు ఉపయోగపడతాయని తెలిపారు.

ప్రజలు తమ ప్రాంతాల భద్రత కోసం స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ, కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ (దియా), జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, సీసీ కెమెరాల ఇన్‌స్టాలేషన్ నిర్వాహకుడు ప్రవీణ్ చారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కల్తీ మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

పెద్దకొత్తపల్లి ఆంధ్రప్రభ ప్రజల ప్రాణాలకు హాని కలిగించే కల్తీ మాంసం విక్రయిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి ధన శేఖర్ హెచ్చరించారు.

గురువారం మండల కేంద్రంలోని పశువైద్యాధికారి కార్యాలయంలో మాంసం విక్రయ దారులకు తో అదేవిధంగా కోళ్ల పెంపకం దారుల తో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ విక్టరీ రేణుక నాగరాజు ఉపసర్పంచ్ మంజుల హాజరయ్యారు.

సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బి జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ పశు వైద్యాధికారులు పొట్టేలు మేక మేకపోతూ ల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అనంతరం పశువైద్యాధికారులు ధృవీకరణ చేయడంతో అట్టి వాటిని మాత్రమే మాంసకృతులను ప్రజలకు విక్రయించాలని సూచించారు.

నాణ్యతలేని వాటిని కోసి ప్రజలకు హాని కలిగించిన గొర్రెలు కోసి పొట్టేలు మేకపోతుల తలకాయలు మండలం ఉంచి కల్తీ మాంసం విక్రయించిన అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని చేతులు నమోదు చేసి జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

# కామారెడ్డి వైద్యుడికి రాష్ట్ర స్థాయి గౌరవం

- టీజీఎంసీ సిపిడి కమిటీ
- డాక్టర్ అరవింద్ గౌడ్ కో-ఆప్టెడ్ సభ్యుడిగా నియామకం

**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణుడు, జనని హాస్పిటల్‌లో సీనియర్ పీడియాట్రిషన్‌గా సేవలందిస్తున్న డాక్టర్ ఈ. అరవింద్ కుమార్ గౌడ్ కు రాష్ట్ర స్థాయి గౌరవం లభించింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ( టి జి ఎం సి )లోని కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ( సిపిడి ) కమిటీకి ఆయనను కో-ఆప్టెడ్ సభ్యునిగా నియమించారు. నేషనల్ మెడికల్ కమిషన్ ( ఎన్ఎంసి ) మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలోని వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవడం అవసరం. ఈ నేపథ్యంలో ప్రతి వైద్యుడు ప్రతి సంవత్సరం 5 క్రెడిట్ పాయింట్లు (సుమారు 40 గంటలు) కలిగిన సిపిడి కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉంటుంది. సిపిడి కమిటీ ద్వారా ప్రొఫెషనల్, ఈ కార్యక్రమాల ద్వారా వైద్యులు తాజా వైద్య పరిజ్ఞానం, ఆవిష్కరణలను తెలుసుకునే అవకాశం కలుగుతుంది. అలాగే మెడికో - లీగల్ అంశాలపై అవగాహన పెంపొందించడంపై కమిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది.



డాక్టర్ అరవింద్ కుమార్ గౌడ్ నియామకంపై కామారెడ్డి జిల్లా వైద్య వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

- 68 మంది పట్టుబడగా ఏడుగురికి జైలు శిక్షలు.
- మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.
- జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర,















**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 09. (ప్రజాజ్యోతి)**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేసింది. జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో గురువారం మొత్తం 68 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు.వీరిని న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టగా, వారికి మొత్తం రూ. 83,000 జరిమానా విధించారు. అలాగే, నిబంధనలను అతిక్రమించిన వారిలో ఐదుగురికి రెండు రోజుల చొప్పున, మరియు ఇద్దరికి ఒక రోజు చొప్పున జైలు శిక్ష విధించడం జరిగింది జిల్లా ఎస్పి మాట్లాడుతూ .. మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, అది ఆత్మహత్యతో సమానమైన ప్రమాదకరమైన చర్య అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. క్షణికానందం కోసం చేసే చిన్న పొరపాటు మీ ప్రాణాలను బలి తీసుకోవడమే కాకుండా, మీపై ఆధారపడిన కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ నిర్లక్ష్యం వల్ల ఎదుటివారి ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని, ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించి సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని సూచించారు. ఇకపై జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత కఠినతరం చేస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు మరియు జైలు శిక్ష తప్పదని ఎస్పి స్పష్టం చేశారు.

## బీర్కూర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న రాములు

**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)**





బీర్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న రాములు బీర్కూరులో విధులు నిర్వహించిన ఎస్సై మహేందర్ గాంధారి పి ఎస్ కు బదిలీ కావడంతో బాన్సువాడ పిఎస్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాములు బీర్కూర్ పోలీస్ స్టేషన్ కు ఎస్పీ ఆదేశాలతో బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బైక్ లపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని అన్నారు, బీర్కూర్ మండలంలో జూదం గుట్కా మట్కా దొంగతనాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.అక్రమ ఇసుక రవాణా గాని మొరం గాని తరలించినట్లయితే కేసులు పెడతామని హెచ్చరించారు.

ఎవరైనా చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకోకూడదని సమస్యలు ఉంటే స్థానిక బీర్కూర్ పోలీస్ స్టేషన్ కు ధైర్యంగా వచ్చి చెప్పుకోవాలని రాములు తెలిపారు.

## బీరప్ప కామరతి నాగవల్లి కార్యక్రమం



**రామారెడ్డి ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణం మహోత్సవం భాగంగా గురువారం బీరప్ప కమిటీ ఆధ్వర్యంలో నాగవల్లి జరిపించడం జరిగింది. అక్క మహంకాళి బీరప్ప దేవి కథ చెప్పడం జరిగింది.ఇందులో భాగంగా అక్క మంకాల కి కురుమ కుల సభ్యులు ఒడిబియ్యం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు కుల సభ్యులు భారీగా వచ్చారు. ఇందులో భాగంగా పోసానిపేట్ కురుమ కులస్తులు మరియు గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి భారీగా వచ్చిన భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## సీతాయిపల్లిలో సి.సి. రోడ్డు పనులకు శ్రీకారం

**గాంధారి, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి )**

గాంధారి మండల పరిధిలోని లిసీతాయిపల్లి గ్రామంలో సి.సి. రోడ్డు పనులను సర్పంచ్ పఠాన్ అంజాద్ ఖాన్ ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో ఈ పనులను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా రవాణా సౌకర్యాల మెరుగుదలకు తాము నిరంతరం కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగసాని శ్రీనివాస్,ఉప సర్పంచ్ సింగసాని పండరి, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .



## మండుటెండలో వ్యాపారం కంటతడి పెట్టించే దృశ్యం...

**సదాశివనగర్, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామ బస్టాండ్ సమీపంలో కాశ్మీర్ టు కన్యాకుమారి ఎన్ హెచ్ 44 రోడ్డు పక్కన ఎండ తీవ్రత లో కూడా ఎండను లెక్క చేయకుండా పొట్టకుటికోసం ఎండ తీవ్రతను లెక్కచేయకుండా ఎండ ప్రమాదమని తెలిసిన పొప్పడి పండ్ల వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వాహనదారులు కొనుగోలు చేయకపోవడం వల్ల నిద్ర కునుకు తీస్తున్నారు. ఈ దృశ్యం కంటతడి పెట్టిస్తుంది.పొప్పడి పండ్లను రైతుల దగ్గర కొనుగోలు చేసి ఎండ తీవ్రతను లెక్కచేయకుండా పొట్టకూడుకోసం వ్యాపారం చేస్తున్నారు.



## విద్యార్థులకు మెడల్స్ అందజేత

**రామారెడ్డి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని గూగుల్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్షలో 10 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు సీట్లు సాధించిన సందర్భంగా రామారెడ్డి మండలంలోని ప్రాథమిక పాఠశాల గోకుల్ తాండ లో మీనాక్షి గిఫ్ట్ అండ్ స్పోర్ట్స్ షాప్ యజమాని వెంకటేశం విద్యార్థులకు మెడల్స్ మరియు పెన్నులు, సిఆర్పి మహమూద్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ ఖదీర్, టీచర్స్ భూపతి శ్రీనివాస్ , జ్యోతి , విద్యార్థులు పాల్గొన్నారు.



# చిన్న మల్లారెడ్డి గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం





**కామారెడ్డి రూరల్ 9 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని 4వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మి రాజు ఆధ్వర్యంలో పైప్‌లైన్ పనులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గత కొంతకాలంగా 4వ వార్డులో నీటి కొరత తీవ్రంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ బీమాయల లక్ష్మి రాజు వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టించారు. తక్కువ సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు నీటి సౌకర్యాన్ని అందించడం ప్రశంసనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, వార్డు సభ్యులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇకపై గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధి దిశగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# గర్గుల్ గ్రామంలో శాంతి గ్రామ సంఘం సమావేశం

**– మహిళల ఆరోగ్యం, అభివృద్ధిపై కీలక చర్చలు**

**కామారెడ్డి రూరల్ 9 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

గర్గుల్ గ్రామంలో శాంతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం గ్రామ మహిళల చైతన్యానికి నాంది పలికింది. ఈ సమావేశం గ్రామ స్థాయిలో మహిళల ఆరోగ్యం, ఆర్థిక సాధికారత, సంఘ బలోపేతం వంటి అంశాలపై సమగ్ర చర్చలకు వేదికగా నిలిచింది.

ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. వైద్య సిబ్బంది మహిళల ఆరోగ్య పరిస్థితులను సవివరంగా పరిశీలించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. రక్తపోటు, షుగర్ వంటి సాధారణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించడంతో పాటు, మహిళలు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరాన్ని గుర్తించారు.

తదనంతరం జరిగిన గ్రామ సంఘం సమావేశంలో, సంఘం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని నిర్ణయించారు. మహిళల స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వినియోగంపై కూడా సభ్యులు చర్చించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా సంఘం పాత్ర మరింత బలపడాలని నాయకులు సూచించారు. ఇక సంఘానికి సంబంధించిన బకాయిల వసూళ్లపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. బకాయి పడ్డ సంగాల రికవరీ కోసం



కల్పించారు. సమయానికి బకాయిలు చెల్లించడం ద్వారా సంఘం కార్యకలాపాలు సక్రమంగా కొనసాగుతాయని, కొత్త కార్యక్రమాలు చేపట్టడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ సంఘం అధ్యక్షులు, సుజాత కార్యవర్గ సభ్యులు, సీసీ గంగారెడ్డి, వి.ఓ.ఏలు, హరిత ఆరోగ్య కార్యకర్తలు ఏ ఎన్ ఎం స్వప్న ఏం ఎల్ ఎచ్ పి ఉష ఆశ వర్కర్లు సిద్ధం సావిత్రి మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం చివర్లో గ్రామాభివృద్ధి, మహిళల సంక్షేమం కోసం అందరూ కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# గాంధారి ఉపాధి హామీ పనులపై తనిఖీ

**గాంధారి ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని మధ్యల కుంట చెరువు సమీపంలో గురువారం ఉపాధి హామీ పనులను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఓ పీడీ సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై, పనుల నాణ్యత, పురోగతిని పర్యవేక్షించారు. తనిఖీ సందర్భంగా పీడీ సురేందర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా శాశ్వత ప్రయోజనాలు కలిగే పనులపై అధిక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల మట్టం పెరిగేలా ఫామ్ పాండ్స్ (పంట కుంటలు) నిర్మాణాలకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. అలాగే, పొలాలకు వెళ్లే రహదారుల పనులను వేగవంతం చేయాలని, దీనివల్ల రైతులకు రవాణా ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. పనుల ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, మస్టర్ రోల్స్ సక్రమంగా నిర్వహించాలని పీడీ స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, ఏపీఓ మధు, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్ దినోత్సవం

**-- వైద్యాధికారి సురేష్**



**రామారెడ్డి ఏప్రిల్ 09 ( ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పిహెచ్‌సి రామారెడ్డి లో హెచ్ఐవి, ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించినట్లు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించబడింది. పిహెచ్‌సి లో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించబడినవి. అలాగే గర్భిణీ స్త్రీలకు వైరల్ ఇన్ఫెక్షన్లపై ప్రత్యేక అవగాహన ఇచ్చారు. పిహెచ్‌సి పరిధిలోని అన్ని సబ్‌సెంటర్లలో 99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది. మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ అధికారులు**



**సదాశివనగర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం ముదేగాం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లను జిల్లా హౌసింగ్ అధికారులు పరిశీలించారు అని సర్పంచ్ గౌడెల్లి గంగాధర్. ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న చిలుకూరి లావణ్య ఇంటి నిర్మాణం పూర్తి కావడం వల్ల పూర్తి స్థాయిలో నిర్మాణం జరిగిందా లేదా అని హౌసింగ్ అధికారులు పరిశీలన చేశారని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు చిలుకూరి లావణ్య పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్. పాల్గొన్నారు.

## గాంధారి నూతన సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ ఘన స్వాగతం

**గాంధారి ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి )**

గాంధారి మండలానికి తాజాగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ ను స్థానికులు ఘనంగా స్వాగతించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, సానుకూలంగా మార్గదర్శకత్వం అందించాలని ఆకాంక్షించారు. ఈ స్వాగత కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గాంధారి మండల అధ్యక్షుడు బొట్టు మోతీరాం, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, మాజీ సర్పంచ్ వసంత్ రావు, యూత్ నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధారిలో సిసిఎస్ పోలీసుల మెరుపు దాడి

## అక్రమ జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్



**గాంధారి ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి )**

జిల్లా పోలీస్ యంత్రాంగం అసాంఘిక కార్యకలాపాలపై కట్టుదిట్ట నియంత్రణ కొనసాగిస్తోంది. గాంధారి మండలంలోని బుర్గుల్ గ్రామ శివారులో అక్రమంగా జూదం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న సి.సి.ఎస్ బృందం సంఘటన స్థలానికి చేరుకుని నలుగురి అరెస్టు చేశారు .పోలీసుల తనిఖీలో నిందితుల వద్ద నుండి రూ. 29,500 నగదు, 4 మొబైల్ ఫోన్లు, 1 బైక్ మరియు 1 కారు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును గాంధారి పోలీస్ స్టేషన్‌కి అప్పగించి, కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు, "జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. జూదం వ్యక్తిగత జీవితాన్ని, కుటుంబాలను నాశనం చేసే ప్రమాదకర అలవాటు. జూదంలో ఎవరూ గెలవరు; నష్టపోయేది భవిష్యత్తే."పోలీసు శాఖ పిలుపునిచ్చింది.ప్రజలు జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఏ ప్రాంతంలో అయినా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉన్నా 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.జిల్లా పోలీస్ శాఖ సురక్షిత, శాంతియుత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరినీ జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాల నివారణలో భాగస్వాములుగా ఉండాలని కోరారు .

# గర్గుల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కామారెడ్డి రూరల్ 9 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ చింతల దివ్య కొబ్బరికాయలు కొట్టి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. సర్పంచ్ చింతల దివ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) ప్రకారమే రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, నేరుగా ప్రభుత్వ కేంద్రాల ద్వారా విక్రయించడం ద్వారా సరైన ధర పొందవచ్చని ఆమె వివరించారు.రైతులు పండించిన ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా శుభ్రపరిచి, తేమ శాతం పరిమితిలో ఉంచి కేంద్రాలకు తీసుకురావాలని ఆమె కోరారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని సదుపాయాలు కల్పిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ చందు, మాజీ సర్పంచ్ చింతాల రవితేజ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్ సాయ గౌడ్, లింబాద్రి, నర్సింలు, వార్డు సభ్యులు స్వామి, శ్యామ్ కిషోర్, నరేష్, సీఈవో సతీష్, గంగరాజు,



లింగం, మోతే స్వామి మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులకు తమ పంటను సులభంగా విక్రయించే అవకాశం లభించిందని, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో ఆర్థికంగా లాభపడతారని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్ఐ ఆంజనేయులుకు ఘన వీడ్కోలు...

**గాంధారి ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)**

గాంధారి ప్రాంతంలో విధులు నిర్వర్తించిన ఎస్ఐ బి. ఆంజనేయులు బదిలీపై వెళ్ళడం స్థానిక ప్రజల్లో తీవ్ర భావోద్వేగాలను రేకెత్తించింది. కేవలం పోలీస్ అధికారిగా మాత్రమే కాకుండా, ప్రజలలో నమ్మకం, ఆదర్శం గల వ్యక్తిగా నిలిచిన ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.ప్రజలు తెలిపారు-- "మీరు ఎక్కడికీ వెళ్ళినా, అక్కడ కూడా ప్రజల హృదయాలను గెలుస్తారని నమ్మకం ఉంది. గాంధారి మిమ్మల్ని ఎప్పటికీ మర్చిపోదు."క్రీడల పట్ల ఎస్ఐ ఆంజనేయులు చూపిన ఆసక్తి, క్రికెట్, షటిల్ ఆటల్లో యువతకు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిది. గాంధారి లీగ్ ఆటగాళ్లకు ఆయన అందించిన మద్దతు వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకొచ్చింది.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గాంధారి మండల అధ్యక్షుడు బొట్టు మోతీరాం, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, మాజీ సర్పంచ్ వసంత్ రావు, ఎఐబిఎస్ఎస్ మండల యూత్ కోశాధికారి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ఆయన సేవలు మరింత విజయవంతం కావాలని స్థానికులు ఆకాంక్షించారు.



## గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్

**సదాశివనగర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**

గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ను కలిసిన అమర్లబండ గ్రామ సర్పంచ్ బాలరాజు.సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల గ్రామంలో నీరు అడుగంటడం వల్ల నీటి సమస్యగా మారిందని గ్రామంలో నేటి సమస్య లేకుండా బోరు వేయించాలని కాళోజి వాడి గ్రామం నుండి అమర్లబండ గ్రామం వరకు బీటీ రోడ్డు కన్కల్ గ్రామం నుండి అమర్లబండ గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. వెంటనే స్పందించి ప్రజల అవసరాల మేరకు సమస్యను వెంటనే తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీనియర్ నాయకులు రవి. సాయికుమార్ స్వామి. రతన్ కుమార్. పాల్గొన్నారు.



## తహసీల్దార్ రేణుక చౌహాన్‌ను కలిసిన సర్పంచ్



**గాంధారి ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ సమస్యలను పరిష్కరించమని కోరుతూ గ్రామ సర్పంచ్ రాష్ట్ర బాయి - వెంకట్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ రేణుక చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు.గ్రామంలోని పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ అంశాలు, భూ సంబంధిత సమస్యలు, మౌలిక సదుపాయాల సమస్యలను సర్పంచ్ తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించరని వారు తెలిపారు. తహసీల్దార్ రేణుక చౌహాన్ నిబంధనల మేరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మరియు గ్రామస్థులు తహసీల్దార్‌ను శాలువాతో కప్పి ఘనంగా సన్మానం చేశారు. మండల అభివృద్ధిలో రెవెన్యూ విభాగం అందిస్తున్న సహకారం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చద్మల్ గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రిక అందజేత

**-విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్**




**రామారెడ్డి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన జన సమీకరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై పి రాజశేఖర్ కు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండబోయిన సంజీవ్, సుధాకర్ గౌడ్, సౌడం నవీన్, కడెం సాయి కుమార్, డిష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## పింఛన్ల పెంపు సాధనకై మరో ఉద్యమానికి సిద్ధం కండి.

**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్. 9**

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపనా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను ఎండగడదాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.

చేయూత పింఛన్లను పెంచుతానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మోసం చేస్తుందని చేయూత పింఛన్ల పెంపు కొరకు గౌ,,పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వం లో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఉద్యమాలతోనే మన పింఛన్లను సాధించుకుంటామని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను నిగ్గు తేల్చటానికి మందకృష్ణ మాదిగ గారి ద్వారానే సాధ్యమని తెలిపారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పింఛన్ల పెంపును ఉద్యమాలతో సాధిస్తామని అన్నారు.మంద కృష్ణ మాదిగ గారు ఎలాంటి నిర్ణయం తీసుకున్న జాతీయ,రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకత్వం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.



# పింఛన్ల పెంపు సాధనకై మరో ఉద్యమానికి సిద్ధం కండి

### జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశం.

**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్. 9**

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపనా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను ఎండగడదాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.చేయూత పింఛన్లను పెంచుతానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మోసం చేస్తుందని చేయూత పింఛన్ల పెంపు కొరకు గౌ,,పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వం లో మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఉద్యమాలతోనే మన పింఛన్లను సాధించుకుంటామని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను నిగ్గు తేల్చటానికి మందకృష్ణ మాదిగ గారి ద్వారానే సాధ్యమని తెలిపారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పింఛన్ల పెంపును ఉద్యమాలతో సాధిస్తామని అన్నారు.మంద కృష్ణ మాదిగ గారు ఎలాంటి నిర్ణయం తీసుకున్న జాతీయ,రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ



నాయకత్వం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# బోధన్ సబ్-కలెక్టర్ అదనపు కలెక్టర్ల సమీక్ష సమావేశం



**ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్. 9.**

. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ బోధన సబ్ కలెక్టర్ బోధన్ ఎమ్మార్వో విట్టల్ (రెవెన్యూ) బోధన్ ఏసీపీ మరియు ఇతర సంబంధిత అధికారులు కలిసి 11.04.2026 నుండి ప్రారంభం కానున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ శ్రీ మోహన్ భాగవత్ గారి పర్యటన కార్యక్రమం నేపథ్యంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌తో సమన్వయం చేస్తూ అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఓఓూ) నివేదికను సమగ్రంగా సిద్ధం చేసి, నిర్ణీత గడువులోగా న్యూ ఢిల్లీ లోని హోం మంత్రిత్వ శాఖ సచివాలయానికి సమర్పించాలని నిర్ణయించారు. హోం మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ సూచించిన మార్గదర్శకాల ప్రకారం శ్రీ మోహన్ భాగవత్ గారికి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఓఓూ) ఏర్పాట్లు కల్పించబడ్డాయి.

# క్రిస్పర్ టెక్నాలజీపై తెలంగాణ యూనివర్సిటీలో జాతీయ సదస్సు ప్రారంభం





**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో "క్రిస్పర్ టెక్నాలజీ: వైద్యం మరియు వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ఘనంగా ప్రారంభమైంది.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి మాట్లాడుతూ.. క్రిస్పర్ వంటి ఆధునిక సాంకేతికతలు వైద్యరంగంలో కొత్త చికిత్సా విధానాలకు దారితీస్తున్నాయని, వ్యవసాయ రంగంలో పంటల ఉత్పాదకత పెంపులో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సదస్సులు విద్యార్థుల్లో నూతన శాస్త్రీయ ఆవిష్కరణలపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

సదస్సుకు ముఖ్య వక్తగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రవి కిషోర్ హాజరుకాగా, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా ప్రొఫెసర్ డీకే మూర్తి, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. రాంబాబు పాల్గొన్నారు.

రెండు రోజుల పాటు వివిధ శాస్త్రీయ అంశాలపై ప్రసంగాలు, పరిశోధనా పత్రాల సమర్పణలు, చర్చలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ప్రసన్నశీల, విభాగ అధ్యాపకులు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ మహేందర్, డాక్టర్ జవేరియా, ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అరైవ్ ఎలైవ్ కార్యక్రమంతో అవగాహన



**మెండోరా: ఏప్రిల్/ 09 (ప్రజా జ్యోతి)**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ సీపీ సాయి చైతన్య, అదనపు డీసీపీ బసవ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా అధికారులు పాల్గొన్న సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అలాగే సైబర్ మోసాల నివారణ, షీ టీం సేవలు, మాదకద్రవ్యాల ప్రమాదాలపై వివరణాత్మకంగా వివరించారు.ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెండోరా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వేల్పూర్ శ్రీనివాస్ (కొడిచెర్ల), ప్రధాన కార్యదర్శి రవి నాయక్ (నడిమి తండా), బద్రి శ్రీనివాస్ (చాకిర్యాల్), బాబా (దూదిగాం) గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో 'క్లీన్ అండ్ గ్రీన్ డ్రైవ్'

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ విశ్వవిద్యాలయం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) యూనిట్--×× ఆధ్వర్యంలో గురువారం విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాల భవనాల్లో 'క్లీన్ అండ్ గ్రీన్ డ్రైవ్' కార్యక్రమాన్ని నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్యక్రమం ప్రారంభంలో పరిశుభ్రత ప్రాముఖ్యత, పర్యావరణ సంరక్షణ అవసరం, చేపట్టాల్సిన కార్యాచరణపై స్వచ్ఛంద సేవకులకు అవగాహన కల్పించారు. అనంతరం వారిని బృందాలుగా విభజించి తరగతి గదులు, కారిడార్లు, కళాశాల పరిసర ప్రాంతాల్లో శుభ్రపరిచే కార్యక్రమాలు నిర్వహించారు. చెత్తను తొలగించడం, వ్యర్థాలను సేకరించడం, సరైన విధంగా పారవేయడం వంటి పనులు చేపట్టి విశ్వవిద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.

అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, చెత్తను వర్గీకరించి పారవేయడం, చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

డాక్టర్ అహ్మద్ అబ్దుల్ హలీమ్ ఖాన్ సమన్వయంలో, డాక్టర్ డి. శ్రీనివాస్, డాక్టర్ వి. జలందర్ సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై మరింత చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.



# స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి.పరీక్షలు...

**ప్రజా జ్యోతి .బోధన్ ఏప్రిల్ 09..**

బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య ఆవరణలో భాగంగా గురువారం పలువురికి పరీక్షలు చేపట్టారు. లైంగిక వ్యాధి నిపుణులచే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాహుల్, సొసైటీ ప్రతినిధులు కుమార్ తదితరులు ఉన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు వెళ్లాలి..

**ధర్పల్లి :ఏప్రిల్/ 9 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండలందుబ్బాక గ్రామంలో ఈ రోజు ఆయిల్ పామ్ పంట గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును పలు రకాల సబ్సిడీ లతో సాగును ప్రోత్సహిస్తుందని,

ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత నిరంతర ఆదాయాన్ని 30 సంవత్సరాల పాటు ఇస్తుందని,కోతులు ముట్టని, పందుల బెడద దొంగల బెడద లేని తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని తెలిపారు. చీవీజుూ-ూ స్కీమ్ కింద ఈ కింది సబ్సిడీలు ఉన్నాయి:

1)మొక్కలకు 90%రాయితీ కింద రైతు కేవలం ఒక ఎకరానికి 1000 చొప్పున జిల్లా ఉద్యాన ఠ పట్టుపరిశ్రమ అధికారి నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు.

2) ఆయిల్ పామ్ మధ్యలో అంతర పంటల సాగు(మొక్కజొన్న,జొన్న,పసుపు,కూరగాయలు,సోయా వ్షి) చేసినందుకు గాను ఎకరానికి 4200/ చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తున్నామని

3) ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు ఉన్నవారికి 90% రాయితీ,ూజ/ూ రైతులైతే 90 % రాయితీ,5 ఎకరాల మీదా సాగు చేసేవారు 70% రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యన అధికారి రోహిత్ గారు ,ప్రీ యూనిక్ కంపెనీ ఏరియా క్లస్టర్ ఆఫీసర్ భూమేష్ , ూజుూ స్నేహలత , సరోజినీ దేవి,సర్పంచ్ శేఖర్ రెడ్డి ఉప సర్పంచ్ విడిసి సభ్యులు నరేష్ గౌడ్ ,వార్డు సభ్యులు అలానే గ్రామ ప్రతినిధులు గ్రామ రైతులు హాజరైనారు. న్యూస్ కు సెట్ చేయండి



# రోడ్లపై ధాన్యాలు ఆరబెడితే కఠిన చర్యలు

## జక్రాన్‌పల్లి ఎస్ఐ మహేష్ హెచ్చరిక

నిజామాబాద్ రూరల్ : ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో మొక్కజొన్న, వరి వంటి ధాన్యాలను ప్రధాన రహదారులు, సర్వీస్ రోడ్లపై ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని జక్రాన్‌పల్లి ఎస్ఐ మహేష్ ప్రజలకు హెచ్చరించారు. రోడ్లపై ధాన్యాలు పోయడం వల్ల జారుడు పరిస్థితులు ఏర్పడి, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు.

ఇటీవల నల్లగుట్ట తండాకు చెందిన గుగ్లోత్ పరమేశ్ వివాహ కార్యక్రమానికి వెళ్తుండగా, అర్గుల్ నుంచి మునిపల్లి వైపు వస్తున్న ఆటో రిక్షా డ్రైవర్ రోడ్డుపై ఉన్న మొక్కజొన్న ధాన్యాల కారణంగా నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఆటో ఎదురుగా వచ్చిన బైక్ లేన్‌లోకి రావడంతో బైక్, ఆటో మధ్య ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బైక్ రైడర్ గాయపడగా వెంటనే ఆసుపత్రికి తరలించారు.

ఈ ప్రమాదంపై ఆటో డ్రైవర్‌తో పాటు రోడ్డుపై మొక్కజొన్న ధాన్యాలు పోసిన రైతుపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజలు రహదారులపై ధాన్యాలు ఆరబెట్టకూడదని, ఇతరులకు ప్రమాదం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, రోడ్ల భద్రతలో సహకరించాలని సూచించారు. ఇకపై ఎవరైనా రహదారులపై ధాన్యాలు పోస్తూ కనిపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# అత్యవసర వేళ సీఎం సహాయనిధి అండ

## రూ.5 లక్షలు, రూ.60 వేల ఎల్వోసీ లేఖలు అందజేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 9 (ప్రజా జ్యోతి)**

నిరుపేదలకు అత్యవసర వైద్య పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు.ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన ఎర్గు సత్యవ్వ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స కోసం రూ.5 లక్షలు అవసరమని వైద్యులు సూచించడంతో, ఆ మొత్తానికి సంబంధించిన ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) లేఖను ఎమ్మెల్యే గురువారం క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.

అదేవిధంగా నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామానికి చెందిన బొద్దుల శ్రీనివాస్ చికిత్స నిమిత్తం రూ.60 వేల విలువైన ఎల్వోసీ లేఖను కూడా ఎమ్మెల్యే అందించారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బోధన్ ప్రభుత్వ పాఠశాలలో బడి బాట కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులు..

**ప్రజా జ్యోతి. బోధన్. ఏప్రిల్.9.**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడిబాట కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టారు గురువారం పట్టణంలోని రాకాసిపేట్ లో పిల్లల తల్లిదండ్రులు కలిసి పిల్లలను పాఠశాలల్లోకి పంపించాలని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం విద్య బోధనతో తగిన వసతులు కల్పిస్తుందని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు ఉపాధ్యాయులు వెంకట్ శ్రీకాంత్ కిషన్. మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# సిర్నాపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 9ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామానికి ముఖ్యఅతిథిగా డా.ఆర్.భూపతి రెడ్డికన్నుల పండువగా సాగిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెల్లడి రూ.10 లక్షలు ఆలయ అభివృద్ధికి కేటాయింపు సిర్నాపల్లి అంటే తనకు ఎంతో అభిమానంఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సాగిన స్వామివారి కల్యాణం లో పాల్గొన్నారు. ఈ మేరకు వేద పండితులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండపం నిమిత్తం రూ. 10 లక్షలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ , పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,భాస్కర్ రెడ్డి,మునిపల్లి సాయి రెడ్డి, ముసుకు సాయి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృతాపూర్ గంగాధర్,పొలసాని శ్రీనివాస్, వాసు బాబు,ఉమ్మాజి నరేష్,హన్మండ్లు,రాంచందర్ గౌడ్,శ్యాం సన్,అంబర్ సింగ్,స్థానిక సిర్నాపల్లి ఉప సర్పంచ్ సుదర్శన్,ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కందకుర్తి స్మృతి మందిర ప్రారంభోత్సవం పై సమీక్ష సమావేశం..

**రెంజల్,ఏప్రిల్. 9, (ప్రజాజ్యోతి ):**

. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ బోధన సబ్ కలెక్టర్ (రెవెన్యూ) బోధన్ ఏసీపీ మరియు ఇతర సంబంధిత అధికారులు కలిసి కందకుర్తిలో ఈనెల 11 వ తేదీన ప్రారంభం కానున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ శ్రీ మోహన్ భగవత్ గారి పర్యటన కార్యక్రమం నేపథ్యంలో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌తో సమన్వయం చేస్తూ అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ూూూ) నివేదికను సమగ్రంగా సిద్ధం చేసి, నిర్ణీత గడువులోగా న్యూ ఢిల్లీ లోని హోం మంత్రిత్వ శాఖ సచివాలయానికి సమర్పించాలని నిర్ణయించారు. హోం మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ సూచించిన మార్గదర్శకాల ప్రకారం శ్రీ మోహన్ భాగవత్ గారికి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ూూూ) ఏర్పాట్లు కల్పించబడ్డాయి.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీపీ శ్రీనివాస్, సీఐ విజయ్ బాబు,ఎస్ ఐ చంద్రమోహన్,తహసీల్దార్ శ్రావణ్ కుమార్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

